ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 04 సెప్టెంబర్ 2026

## అసెంబ్లీలో గులాబీ గర్జన.. కేసీఆర్ మాస్టర్ ప్లాన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**



ఈ నెల 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు షురూ కానుండగా బీఆర్ఎస్ తన లడాయ్‌కు పదును పెడుతోంది. అసెంబ్లీలో సర్కార్‌ను కార్నర్ చేసే స్ట్రాటజీపై చర్చించేందుకు గులాబీ బాస్ కేసీఆర్ ఎల్లుండి 6న ఎర్రవెల్లి నివాసంలో మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ మీటింగ్ పెట్టారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. తాజా రాజకీయ సీన్‌తో ఈసారి సభ వాడీవేడీగా జరిగే ఛాన్స్ ఉంది. ఎల్‌నినో ప్రభావం, సాగునీటి ప్రాజెక్టులు, కాళేశ్వరం బ్యారేజీలు, పాలిటెక్నిక్ విద్య, వ్యవసాయం, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై సర్కార్‌ను నిలదీసేందుకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో హామీల అమలుపై గులాబీ దండు గట్టిగానే గర్జించే అవకాశం కనిపిస్తోంది.



2లో..

**కొండా సురేఖ యూటర్న్.. కేసీఆర్ చాలా మంచోడు !**



2లో..

**మెలోని రికార్డ్.. మోదీ ఫ్రెండ్‌షిప్ కిర్రాక్..!**




2లో..

**9 రోజుల తర్వాత రీ ఎంట్రీ.. టన్నెల్‌లోంచి సజీవంగా!**



3లో..

**వీపు గోకుడే బిజినెస్.. నెలకు రూ.14 లక్షల దందా!**



- సర్ గడువు పెంపుపై ఈసీ కుస్తీ..!
- నోటీసుల లఫడా.. డాక్యుమెంట్ల దౌడు..
- ఓటర్లకు ఇంకో టైం!
- సర్కారు నాలుగు వారాలడిగితే..
- ఈసీ మూడు వారాలపై ఫోకస్!
- అక్టోబర్‌లో రావాల్సిన ఫైనల్ లిస్ట్..
- నవంబర్ ఎండ్‌కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్!.......

# ఓటర్లకు బిగ్ రిలీఫ్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 4:** తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్లకు బిగ్ రిలీఫ్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నయ్. రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియ గడువు పెంచే దిశగా ఈసీ కసరత్తు చేస్తున్నట్టు ఎన్నికల వర్గాల్లో జోరుగా ముచ్చట్లు నడుస్తున్నయ్. ప్రస్తుత షెడ్యూల్‌కు కనీసం మూడు వారాల అదనపు టైం ఇచ్చే ఛాన్స్ ఉన్నట్టు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీస్ వర్గాలు చెబుతున్నయ్. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది.

**సర్కారు రిక్వెస్ట్.. ఈసీ రియాక్షన్!**

సర్ ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈసీకి లెటర్ పెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు రాసిన లేఖలో.. నోటీసులు అందుకున్న ఓటర్లకు తమ వాదనలు చెప్పుకోవడానికి, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించడానికి ప్రస్తుత డెడ్‌లైన్ సరిపోదని స్పష్టం చేశారు. సర్కారు అయితే మరో నాలుగు వారాలు టైం పెంచాలని డిమాండ్ చేసింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం మూడు వారాల ఎక్స్‌టెన్షన్ ఇచ్చే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోందని ఎన్నికల వర్గాల ముచ్చట.

**సెప్టెంబర్ 16 డెడ్‌లైన్.. ఇక ఎక్స్‌టెండా?**


ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 చివరి తేదీ. ఆ తర్వాత నోటీసులు, విచారణలు, అభ్యంతరాల పరిష్కారం అక్టోబర్ 15 వరకు జరగాల్సి ఉంది. ఫైనల్‌గా అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా రిలీజ్ చేయాలి. కానీ గడువు పెరిగితే ఈ డేట్లు అన్నీ అటూ ఇటూ అయ్యే ఛాన్స్ ఉంది. తాజా ప్రతిపాదన ప్రకారం ఫైనల్ ఓటర్ లిస్ట్ అక్టోబర్ నుంచి నవంబర్ చివరి వారానికి షిఫ్ట్ అయ్యే అవకాశం ఉందని ఎన్నికల వర్గాలు చెబుతున్నయ్.

**నోటీసులపై నో లఫడా.. స్పీడ్ పెంచాలె!**

మరోవైపు సర్ లో భాగంగా ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై విచారణ, పరిష్కార ప్రక్రియను ఫాస్ట్ ట్రాక్‌లో కంప్లీట్ చేయాలని తెలంగాణ సీఈవో సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# చేయూత పెన్షన్ ధమాకా..

- సర్టిఫికెట్లు లేకున్నా నడుస్తాది కాకా!
- మీసేవ లఫడాలు లైట్ తీస్కో..
- ఆఫీసర్లే సీదా ఇంటికొచ్చి పని చేస్తాది చూస్కో!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 4:** పెన్షన్ అప్లికేషన్ పెట్టేందుకు మీసేవ చుట్టూ తిరిగి తిరిగి కాళ్లు నొప్పులు తెచ్చుకునే పని ఇక ఖతమ్ బాయి.. సర్టిఫికెట్లు చేతిలో లేవని దిమాక్ ఖరాబ్ చేసుకోవద్దు, అప్లై చేసే టైమ్ దాటిపోతోందని టెన్షన్ అసలే పడొద్దు. తెలంగాణ సర్కార్ పక్కా దిల్ ఖుష్ ఖబర్ తీసుకొచ్చింది. పేపర్లు లేకున్నా అప్లికేషన్ కొట్టేయొచ్చు, మిగతా పంచాయితీ అంతా ఆఫీసర్లే చూసుకుంటరు..

**పేపర్లు తర్వాత.. అప్లికేషన్ ముందు!**

ఇంతకాలం ఆన్‌లైన్‌లో చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేయాలంటే సంబంధిత సర్టిఫికెట్లు వెంటనే అప్‌లోడ్ చేయాల్సి వచ్చేది. దీంతో మీ-సేవ కేంద్రాల దగ్గర సర్టిఫికెట్ల కోసం తిరుగుతూ.. అర్హత ఉన్నా చాలామంది అప్లికేషన్ పెట్టుకోలేకపోయారు. తాజా సడలింపుతో ఇక సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు ఆపాల్సిన పనిలేదు. ముందుగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ సబ్మిట్ చేయొచ్చు. తర్వాత అధికారులు ఇంటికి వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ చేపడతారు.

**ఇంటికే వస్తరు.. నిజం తెలుస్తరు!**

అప్లికేషన్ సబ్మిట్ చేసిన తర్వాత ప్రభుత్వ అధికారులు వెరిఫికేషన్ కోసం ఇంటికి వచ్చే అవకాశం ఉంటుంది. ఆ టైమ్‌లో లేదా వెరిఫికేషన్ పూర్తయ్యేలోపు అవసరమైన సర్టిఫికెట్లు అధికారులకు అందజేస్తే సరిపోతుంది. అయితే అప్లై చేసే ముందు ఈ ముచ్చట్లు మర్చిపోకండి..ఆధార్ నంబర్ కరెక్ట్‌గా ఎంటర్ చేయాలి...బ్యాంక్ అకౌంట్ వివరాలు తప్పుల్లేకుండా ఇవ్వాలి..మొబైల్ నంబర్ సరిగ్గా నమోదు చేయాలి...వయస్సు, ఆదాయం, కులం, వైకల్యం తదితర వివరాలు నిజమైనవే ఇవ్వాలి..అధికారులు వెరిఫికేషన్‌కు వచ్చేలోపు అవసరమైన సర్టిఫికెట్లు రెడీగా పెట్టుకోవాలి. తప్పుడు సమాచారం ఇస్తే అర్హతపై ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది.

**మీ-సేవ దగ్గర క్యూలకు కాస్త బ్రేక్!**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆదాయం, కులం, వైకల్య ధ్రువపత్రాల కోసం మీ-సేవ కేంద్రాల వద్ద జనం రోజుల తరబడి వెయిట్ చేయాల్సి వస్తోంది.

సర్టిఫికెట్ ఆలస్యం అయ్యేలోపు దరఖాస్తు గడువు దాటిపోతోందంటూ ఫిర్యాదులు వచ్చాయి.

ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అప్లికేషన్ ప్రక్రియను ఈజీ చేసింది. అర్హులైన వారు సర్టిఫికెట్ల కోసం ఆగకుండా ముందుగా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. ఈ సడలింపుతో అర్హులైన పేదలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు దరఖాస్తు ప్రక్రియ మరింత ఈజీ కానుంది.

## కేసీఆర్‌కు కాంగ్రెస్ కౌంటర్.. ఇందిరాపార్క్‌లో మహా ధర్నా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**



అసెంబ్లీ సెషన్ ఈనెల 7న షురూ కానుండగా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పాలిటిక్స్ హీటెక్కుతు న్నాయి. సర్కార్‌ను సభలో కార్నర్ చేయాలని గులాబీ దండు ప్లాన్ చేస్తుంటే.. కేసీఆర్‌ను ఇరుకున పెట్టేందుకు హస్తం పార్టీ మాస్టర్ ప్లాన్ వేసింది. కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ ఎల్లుండి 6న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహించనుంది. దీనికి సన్నాహకంగా ఉదయం 9 గంటలకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతల మీటింగ్ జరగనుంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పాల్గొననున్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు రావడం లేదంటూ కాంగ్రెస్ చాలాకాలంగా విమర్శలు చేస్తోంది. మరి ధర్నా దెబ్బకు గులాబీ బాస్ సభకు వస్తారా.. లేక సైలెంట్‌గా ఉంటారా అన్నది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.



## బీజేపీ లడాయ్.. ఫీజుల బకాయ్ లొల్లి..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 5**

: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే రిలీజ్ చేయాలంటూ సెప్టెంబర్ 7న ఇందిరాపార్క్‌లో జరిగే బీజేపీ మహా దీక్షకు అంబర్‌పేట్ నుంచి భారీగా తరలిరావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కార్యాలయంలో సన్నాహక మీటింగ్ జరిగింది. రాష్ట్ర నేత మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ పేద స్టూడెంట్ల భవిష్యత్‌తో ఆటలాడుతోందని మండిపడ్డారు. కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వక, పరీక్షలకు అనుమతించక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లక్ష సంతకాలతో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రతి బూత్ నుంచి వేలాదిగా తరలివచ్చి దీక్షను సక్సెస్ చేయాలని కోరారు. డా. ఎన్. గౌతమ్‌రావు మాట్లాడుతూ రైతులు, స్టూడెంట్లను సర్కార్ మోసం చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో ఏడెల్లి అజయ్ కుమార్ , కన్నె రమేష్‌యాదవ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 1000 డేస్ దగా.. అంబర్‌పేట్ చౌరస్తాలో బీఆర్ఎస్ కిర్రాక్ వంట-వార్పు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 5:**

కాంగ్రెస్ ఖేల్ ఖతం చేయ్యి.. కేసీఆర్ సర్కార్‌కి రూట్ క్లియర్ చెయ్యి అంటూ 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ ఖతర్నాక్ నిరసనకు పిలుపునిచ్చింది. అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సార్ సలహాతో, బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున యాదవ్ భాయ్ లీడ్‌లో అంబర్‌పేట్ చౌరస్తాలో బాప్‌రే బాప్ వంట-వార్పు గడబడ్ నడిచింది. మహాలక్ష్మి స్కీమ్ పేరిట కాంగ్రెస్ గవర్నమెంట్ చేసిన మోసానికి దిమాక్ ఖరాబ్ అయిన ఖవాతీన్‌లు, రోడ్డు మీదికే వచ్చి బాందోబస్త్‌గా వంటలు చేసి సీదా నిరసన చెప్రిర్రు. ఈ టైంలో ఎమ్మెల్యే సారు మాట్లాడుతూ.. రైతులకి, బహెన్‌లకి కాంగ్రెస్ ఇచ్చిన మాటలన్నీ బకవాస్ అన్నడు. పబ్లిక్‌కి సచ్ ఏందో పూరా సమజ్‌లో వచ్చిందని, రేవంత్ రెడ్డి పాలనకు నూకలు చెల్లిపోయినయ్, కేసీఆర్ సారు మళ్లీ సీఎం కావడం పక్కా అని గర్జించారు.

## అంబర్‌పేట్‌లో కృష్ణస్వామి జయంతి జల్సా.. విగ్రహం పెట్టాల్సిందే భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 5**



:మాజీ మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు అంబర్‌పేట్‌లో బహుత్ ధూమ్‌ధామ్‌గా జరిగాయి. అంబర్‌పేట్ ముదిరాజ్ సంఘం నేత, సీనియర్ జర్నలిస్ట్ సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ కాడ.. భారీగా జమా అయిన సంఘం సభ్యులు కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సికింద్రాబాద్ అడిషనల్ డీసీపీ జోగుల నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించిండు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. అంబర్‌పేట్‌లో కృష్ణస్వామి ముదిరాజ్ సాబ్ కాంస్య విగ్రహం పక్కాగా ఏర్పాటు చేయాలని సర్కార్‌ను డిమాండ్ చేసిర్రు. శ్రీరమణ చౌరస్తా, చే నంబర్, ఎంఆర్ఓ ఆఫీస్ లేదా అలీ కేఫ్ జంక్షన్ వద్ద స్థలం కేటాయించాలని కోరిర్రు. కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, మహేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన.. బీఆర్ఎస్ వంటావార్పు సెగ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 5:**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల నిరంకుశ పాలనకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అంబర్‌పేట్ శ్రీరమణ చౌరస్తా వద్ద వంటావార్పు నిరసన నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నేత సురేష్ పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఫెయిల్ అయిందని మండిపడ్డడు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సాగుతున్న పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిండు.

# మార్కెట్‌కు మళ్లీ మస్త్ జోష్.. నష్టాల సీన్ ఖతం!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4:**

నాలుగు రోజుల నష్టాలకు శుక్రవారం స్టాక్ మార్కెట్ బ్రేక్ వేసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 362.57 పాయింట్లు లాభపడి 76,515.43 దగ్గర క్లోజ్ అయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 24.25 పాయింట్లు ఎగబాకి 23,897.70 వద్ద ముగిసింది. మార్కెట్‌లో రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు లాభాల్లో దూసుకుపోయాయి. అటు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, మారుతి షేర్లు డల్ అయ్యాయి. మెటల్ ఇండెక్స్ 1.07 శాతం జంప్ చేయగా, రియాల్టీ ఇండెక్స్ 0.90 శాతం డౌన్ అయింది. ఇక ఏషియా మార్కెట్లు కూడా లాభాల్లో క్లోజ్ అయ్యాయి. అమెరికా మార్కెట్లు సైతం 1 శాతానికి పైగా లాభాలతో దుమ్మురేపాయి.



# 9 రోజుల తర్వాత రీ ఎంట్రీ.. టన్నెల్‌లోంచి సజీవంగా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**

: నేపాల్ వరదల బీభత్సంలో అద్భుతం జరిగింది. 9 రోజులుగా టన్నెల్‌లో చిక్కుకున్న ఇద్దరు హైడ్రోపవర్ కార్మికులు సజీవంగా బయటపడ్డారు. 30 ఏళ్ల సంజయ్ షా.. 170 మీటర్ల లోతులో ఆహారం, నీరు లేకుండా ప్రాణాలతో ఉండటం అందర్నీ షాక్‌కు గురిచేసింది. ప్రమాదం జరిగినప్పటి నుంచి మహామంత్రం జపిస్తూ దేవుడిని ప్రార్థించామని ఆయన తెలిపారు. బయటకొచ్చిన తర్వాత హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించారు. ఆగస్టు 26న కొండచరియల కారణంగా భోటేకోశి, త్రిశూలి నదులకు భారీ వరదలు రావడంతో 1,280 మంది మృతి, 5,500 మందికి పైగా గల్లంతు అయినట్లు సమాచారం. రెస్క్యూ నిపుణుల ప్రకారం 4.5 కి.మీ. టన్నెల్‌లో గాలి, ఆక్సిజన్ అందుబాటులో ఉండటమే కార్మికులు బతకడానికి కారణమై ఉండొచ్చని అంచనా. ఇతర కార్మికుల కోసం గాలింపు కొనసాగుతోంది.

# వరంగల్‌లో పొలిటికల్ లఫ్డా..

## కొండా దంపతుల 'షిఫ్టింగ్' సీన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**



:వరంగల్ పాలిటిక్స్‌లో ఒక్కసారిగా హీట్ పెరిగింది. మాజీ మంత్రి కొండా సురేఖ దంపతులు పార్టీ మారుతారనే టాక్ జోరుగా నడుస్తోంది. తమకు ఫుల్ ప్రాధాన్యం, రెండు కీలక అసెంబ్లీ సీట్లు ఇచ్చే పార్టీ వైపు షిఫ్ట్ అయ్యే యోచనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓ ప్రాంతీయ పార్టీతో పాటు మరో పార్టీ ముఖ్య నేతలతోనూ మంతనాలు సాగుతున్నాయట. ఈ డీల్ తొందరలో ఓ క్లారిటీకి రావొచ్చనే టాక్ ఉంది.ఇక కాంగ్రెస్ నేతలు నాయిని రాజేందర్‌రెడ్డి, బసవరాజు సారయ్య, గుండు సుధారాణి కొండా దంపతులపై ఫైర్ అయ్యారు. పబ్లిసిటీ కోసమే అర్థంలేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.దీంతో వరంగల్ కాంగ్రెస్‌లో కన్ఫ్యూజన్ పీక్స్‌కు చేరింది..

# హరీశ్‌రావుకు కవిత కిర్రాక్ ఛాలెంజ్..

## భార్యను దింపుతావా.. ఎదుర్కొంటా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 4:**



తెలంగాణ పాలిటిక్స్‌లో సవాళ్లు--ప్రతిసవాళ్లతో సీన్ హాట్ అయింది. కొత్తగా తెలంగాణ రక్షణ సేన పార్టీ పెట్టిన కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావుపై ఫుల్ ఫైర్ అయ్యారు. ధైర్యముంటే వచ్చే ఎన్నికల్లో తనపై పోటీకి భార్యను దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. ఎవరు బరిలో ఉన్నా తాను ఢీకొట్టేందుకు రెడీ అని కవిత స్పష్టం చేశారు.హరీశ్‌రావు డైరెక్ట్‌గా రాకుండా తెరవెనుక గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. తాను సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు సంకేతాలిచ్చారు. గతంలో సిద్దిపేటలో హరీశ్‌రావుపై పోటీ చేస్తానన్న మాటను గుర్తు చేశారు. ఇక సీఎం కుర్చీపై కన్ను ఉందని కవిత ఓపెన్‌గానే చెప్పేశారు. తాను సీఎం కావాలనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం ముఖ్యమన్నారు. హరీశ్‌రావు బీజేపీతో సీక్రెట్ డీల్‌లు చేస్తున్నారని ఆరోపించారు.

## కొండా సురేఖ యూటర్న్.. కేసీఆర్ చాలా మంచోడు !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 4**



:బర్తరఫ్ తర్వాత వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్‌లో లఫ్డా బయటపెడుతున్న కొండా సురేఖ.. ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించడం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కేసీఆర్ చాలా మంచి వ్యక్తి అని, తాము కలిసినప్పుడల్లా గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారని సురేఖ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో ఉన్నంతకాలం ఆయనతో ఎలాంటి విభేదాలు రాలేదన్నారు. తమ కుటుంబం కోరగానే కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేశారు. కొందరు నేతలు అడ్డుకున్నా.. కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చేశారని తెలిపారు. ఇక కాంగ్రెస్ సర్కార్‌పై అసంతృప్తితో బయటకొచ్చిన సురేఖ.. కేసీఆర్‌పై ఇంత పాజిటివ్ టాక్ ఇవ్వడం వెనుక మత్లబ్ ఏంటి అన్న చర్చ మొదలైంది. కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ గులాబీ గూటికి చేరుతారా అన్న గుసగుసలు జోరందుకున్నాయి.



## పాక్‌కు నో ఎంట్రీ.. భారత్‌తో బెల్జియం దోస్తీ డబుల్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4:**

భారత్--బెల్జియం దోస్తీకి మస్త్ బూస్ట్ వచ్చింది. ఢిల్లీకి వచ్చిన బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. రక్షణ రంగంలో సహకారం మరింత పెంచుకోవాలని రెండు దేశాలు డిసైడ్ అయ్యాయి. ఇదే టైమ్‌లో పాకిస్థాన్‌కు మిలిటరీ ఎక్విప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీ ఇవ్వబోమని బెల్జియం భారత్‌కు హామీ ఇచ్చినట్లు రక్షణ వర్గాల సమాచారం. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. బెల్జియం మంత్రి థియో ఫ్రాంకెన్‌తోనూ చర్చలు జరిపారు. ఇరు దేశాల కంపెనీలు రాకెట్లు, అమ్యూనిషన్, కౌంటర్-డ్రోన్, మైన్ వార్‌ఫేర్ తదితర రంగాల్లో 10 ఒప్పందాలు చేసుకున్నాయి. అయితే పాక్‌పై ఈ హామీ ఎంతకాలం, ఎలా అమలవుతుందనే దానిపై అధికారిక క్లారిటీ మాత్రం లేదు.

## మెలోని రికార్డ్.. మోదీ ఫ్రెండ్‌షిప్ కిర్రాక్..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**



ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కొత్త హిస్టరీ క్రియేట్ చేశారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇటలీ చరిత్రలోనే అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధానిగా కొనసాగిన నేతగా రికార్డ్ కొట్టారు. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మెలోని నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. 2022 అక్టోబర్‌లో ఇటలీ తొలి మహిళా ప్రధానిగా పగ్గాలు చేపట్టిన మెలోని.. 1,413 రోజులకు పైగా అధికారంలో కొనసాగి మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోని రికార్డును బీట్ చేశారు. భారత్--ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మెలోని సహకారం కీలకమని మోదీ అన్నారు. ఇరు దేశాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆమెతో కలిసి మరింత దగ్గరగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# భక్తి చేతిలో.. సేవ గుండెల్లో!

**భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలకు పెరిక సురేష్ మీడియా బాధ్యతలు**




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి--2026 కేంద్ర కమిటీ ప్రచార--పబ్లిసిటీ, మీడియా కన్వీనర్‌గా పెరిక సురేష్ నియమితులయ్యారు. భక్తి, అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవాల వైభవాన్ని దేశ, విదేశాల్లో చాటుతానని తెలిపారు. ప్రతి ఏటా లక్షలాది భక్తుల భాగస్వామ్యంతో జరిగే ఉత్సవాల్లో సుమారు 1.40 లక్షల గణేష్ మండపాలు, 50 లక్షల మంది యువత పాల్గొంటారని చెప్పారు. బాలాపూర్ నుంచి ఖైరతాబాద్ వరకు సాగే 18 కిలోమీటర్ల శోభాయాత్రే ఉత్సవాలకు హైలైట్ అన్నారు. సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరేయాలి, సంపూర్ణ వందేమాతరం ఆలపించాలని మండపాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.హృదయంలో భక్తి.. చేతిలో సేవ.. భాగ్యనగర్ గణేష్ వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యం అని సురేష్ అన్నాడు.

## సోనియా బుక్‌కు కొత్త పబ్లిషర్.. 'బిలాంగింగ్'పై ఫుల్ క్లారిటీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**




:కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆటోబయోగ్రఫీ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పబ్లిషింగ్‌పై సస్పెన్స్‌కు తెరపడింది. మొదట బుక్‌ను ప్రచురించాల్సిన పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. ఇప్పుడు హార్పర్‌కాలిన్స్ ఇండియా పబ్లిషింగ్ బాధ్యతలు చేపట్టింది. నవంబర్ 10న బుక్‌ను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. మాన్యుస్క్రిప్ట్‌లో మార్పులు, చేర్పులు చేయాలన్న పెంగ్విన్ ప్రతిపాదనలను సోనియా అంగీకరించకపోవడంతో డీల్ క్యాన్సిల్ అయినట్లు అప్పట్లో టాక్ నడిచింది. ఈ బుక్‌లో ఇటలీలో సోనియా బాల్యం నుంచి భారత్‌కు రాక, రాజీవ్ గాంధీతో పరిచయం, కుటుంబ విషాదాలు, పాలిటిక్స్‌లో ఎంట్రీ, 2004లో ప్రధాని పదవిని తిరస్కరించిన సీన్ వరకు ఎన్నో వ్యక్తిగత, రాజకీయ విషయాలను ఆమె పంచుకోనున్నారు.

## ఫ్లైట్‌లో డ్రగ్స్ కలకలం..

### పైలట్ టెస్ట్‌లో బుక్కయ్యాడట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4:**




ఎయిర్ ఇండియా ఫుకెట్--ఢిల్లీ ఫ్లైట్ ఘటనలో సంచలన విషయం బయటకొచ్చింది. ఆగస్టు 4న AI-2379 విమానం ఫుకెట్ నుంచి ఢిల్లీకి వెళ్తుండగా ఒక్కసారిగా సుమారు 300 అడుగులు కిందకు జారింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. అయితే విమానం సేఫ్‌గా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది.తాజాగా ఈ ఘటనను దర్యాప్తు చేస్తున్న విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో కీలక అంశాన్ని గుర్తించింది. విమానాన్ని నడిపిన పైలట్లలో ఒకరి డ్రగ్ టెస్ట్ పాజిటివ్‌గా వచ్చినట్లు వెల్లడైంది. దీంతో విమాన సిబ్బందిలో మత్తు పదార్థాల వినియోగాన్ని అడ్డుకునేందుకు డీజీసీఏ కఠిన చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ సిఫార్సు చేసింది. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్లైట్ సేఫ్టీపై పైలట్ డ్రగ్ టెస్ట్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది..

## రైతన్నల భూములు లాక్కుంటవా.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**



:రైతుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆటలాడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో లక్షల ఎకరాలను నిషేధిత లిస్టులో పెట్టి రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కొమురం భీం జిల్లా కౌటాలలో జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు.

సిర్పూర్ నియోజకవర్గంలో ఏకంగా 42 వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ హయాంలో పేదలకు భూములు ఇస్తే.. రేవంత్ సర్కార్ వాటిని లాక్కుంటోందని ఫైర్ అయ్యారు. లిస్టులో భూములు ఉన్న రైతులకు ప్రభుత్వ పథకాలు కూడా అందని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "పేదల ఉసురు పోసుకోవద్దు.. రైతన్నల భూములకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.

# తృటిలో తప్పిన ఫ్లైట్ ప్రమాదం..

## శ్రీనగర్‌లో ఇండిగో 'పోల్' ను ఢీకొట్టింది!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4:**




శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో ఇండిగో ఫ్లైట్‌కు బిగ్ షాక్ తప్పింది. నవి ముంబై నుంచి వచ్చిన ఇండిగో 6జు 225 విమానం ఉదయం 9:02 గంటలకు బే-06లో పార్కింగ్ చేస్తుండగా.. ముందు భాగం విజువల్ డాకింగ్ గైడెన్స్ సిస్టమ్ పోల్‌ను ఢీకొట్టింది. దీంతో విమానం ఫ్రంట్ సైడ్ స్వల్పంగా డ్యామేజ్ అయింది. అయితే ఫ్లైట్‌లోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ సేఫ్‌గా బయటపడ్డారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులను మాన్యువల్ మెట్ల ద్వారా కిందికి దించారు. ఈ ఘటనతో ఎయిర్‌పోర్టు కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. విమానాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. ఘటనపై ఫుల్ ఎంక్వైరీకి ఆర్డర్స్ ఇచ్చామని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని విమానయాన అధికారులు వెల్లడించారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/


# బిగ్‌బాస్‌లో ‘టెంపర్’ వంశీ.. హౌస్‌లో హంగామా ఖాయం!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4:**

తెలుగు బుల్లితెరపై బిగ్‌బాస్ దశావతారం షురూ కాబోతోంది. సీజన్–10లో ఎవరు హౌస్‌లోకి వస్తారన్న దానిపై ఫుల్ క్రేజ్ నడుస్తోంది. ఈ క్రమంలో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న ‘టెంపర్’ వంశీ పేరు గట్టిగా వినిపిస్తోంది. అసలు పేరు అజయ్ అయిన వంశీ.. జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ స్టార్ట్ చేసి, ఎన్టీఆర్ ‘టెంపర్’ సినిమాలో నెగిటివ్ షేడ్స్‌తో మంచి ఫేమ్ కొట్టేశారు. అప్పటి నుంచి ‘టెంపర్’ వంశీగానే పాపులర్ అయ్యారు. ఇక ఈసారి కంటెస్టెంట్ల లిస్టులో ఎక్స్‌ప్రెస్ హరి, ఆటో రామ్ ప్రసాద్, నూకరాజు, రాకింగ్ రాకేష్, జ్యోతి, యూట్యూబర్ నందూ తదితరుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 6 సాయంత్రం 7 గంటలకు గ్రాండ్ లాంచ్‌తో అసలు సీన్ ఏంటో క్లారిటీ రానుంది.





# గజబ్ లుక్‌తో నోరా.. ఫుల్ నజాకత్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4:**

జీక్యూ బెస్ట్ డ్రెస్డ్ నైట్‌లో నోరా ఫతేహి తన లుక్‌తో అదరగొట్టారు. ఈ సందర్భంగా తీసిన ఓ ఫోటోలో అమ్మడు ఎంతో హుందాగా, కాన్ఫిడెన్స్‌తో కనిపించారు. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో నోరా నజర్ పడగానే ఫ్యాన్స్ ఫిదా అయ్యేలా ఉంది. ఎలిగెన్స్‌కు తోడు అటిట్యూడ్ కూడా చూపిస్తూ.. “బేగమ్ లుక్ అంటే ఇదే” అన్నట్టుగా దర్శనమిచ్చారు. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# వెండి బ్లౌజ్‌లో నోరా.. నజాకత్‌కు సలాం!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4**

:క్లిష్టమైన పూసల పనితో మెరిసే వెండి బ్లౌజ్‌కు మ్యాచింగ్ లెహంగా వేసుకున్న నోరా ఫతేహి.. ఫుల్ నజాకత్‌తో అదరగొట్టారు. తలపై అద్భుతమైన మాంగ్‌టిక్కా, మెడలో స్టేట్‌మెంట్ నెక్లెస్, ఒంటినిండా సాంప్రదాయ ఆభరణాలతో బేగమ్‌లా ముస్తాబయ్యారు. వెండి మెరుపులకు సంప్రదాయ సొగసు తోడవడంతో ఆమె లుక్ చూసినోళ్లకు చూపు తిప్పుకోవడం కష్టమే. ఈ గెటప్‌లో నోరా హుందాతనం, కాన్ఫిడెన్స్ రెండూ



# జహ్రా లుక్ అదుర్స్.. ఫోటో చూస్తూ ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4**

:జహ్రా ఎస్. ఖాన్ గ్లామరస్ లుక్‌తో మరోసారి కిర్రాక్ అనిపించారు. తాజాగా ఇండోర్ ఫోటోషూట్‌లో ఉంగరాల నల్లటి జుట్టును ఓ చేత్తో సున్నితంగా తాకుతూ ఇచ్చిన పోజు ఫుల్ అట్రాక్షన్‌గా నిలిచింది. సింపుల్ స్టైల్‌లోనే అదిరిపోయే నజాకత్ చూపించిన జహ్రా.. ఫ్యాషన్, సొగసు రెండింటినీ పర్‌ఫెక్ట్‌గా మిక్స్ చేశారు. ఆమె కాన్ఫిడెంట్ ఎక్స్‌ప్రెషన్, స్టైలిష్ పోజ్ చూసి నెటిజన్లు వాహ్‌వా అంటున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.



# రంభ.. ఊర్వశి.. మేనక వచ్చిర్రు.. నరేష్ కామెడీ మాత్రం దొబ్బింది!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4**




:చాలా గ్యాప్ తర్వాత ఫుల్ కామెడీ బాట పట్టిన అల్లరి నరేష్‌కు ‘రంభ ఊర్వశి మేనక’ మాత్రం పెద్దగా కలిసొచ్చినట్టు లేదు. దేవకన్యలు భూమ్మీదకు దిగిరావడం అనే ఫాంటసీ పాయింట్ ఇంట్రెస్టింగ్‌గానే ఉన్నా.. దర్శకుడు చంద్రమోహన్ దాన్ని తెరపై సరిగా పండించలేకపోయిండు. మంతెన సూర్య నారాయణ 25 ఏండ్లుగా మాయల పుస్తకం సాయంతో రంభ, ఊర్వశి, మేనకలను భూమ్మీదకు రప్పించేందుకు ట్రై చేస్తుంటాడు. చివరికి ముగ్గురు దేవకన్యలు దిగిరాగా.. ఇంద్రుడు వాళ్ల పవర్స్ తీసేస్తాడు. ఆ తర్వాత సూరి జీవితంలో జరిగే గోలే అసలు కథ. ఫస్టాఫ్‌లో అక్కడక్కడ నవ్వులు పూసినా.. ఇంటర్వెల్ తర్వాత సినిమా ట్రాక్ తప్పింది. పాత స్పూఫ్‌లు, బలవంతపు కామెడీ, లాజిక్ లేని సీన్లు బాగా బోర్ కొట్టిస్తయ్. అల్లరి నరేష్ తన మార్క్ కామెడీతో మెప్పించినా.. కథ సహకరించలేదు. సీనియర్ నరేష్, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి కాసేపు నవ్వులు పంచిర్రు. ఓవరాల్‌గా.. కాన్సెప్ట్ కిర్రాక్.. ఎగ్జిక్యూషన్ మాత్రం దొబ్బింది!



# లవర్‌కు ఐఫోన్ గిఫ్ట్ కోసం గంజాయి దందా.. కట్ చేస్తే ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**

:ప్రియురాలికి ఐఫోన్ గిఫ్ట్ ఇయ్యాలన్న ఆశతో ఓ యువకుడు అడ్డదారిలోకి పోయి పోలీసులకు అడ్డంగా దొరికిండు. పెద్దపల్లికి చెందిన చైతన్య(21), హేమలత(20) ప్రేమికులు. త్వరలో గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే ఉండటంతో ఐఫోన్ సర్‌ప్రైజ్ ఇస్తానని మాటిచ్చిన చైతన్య.. ఏకంగా గంజాయి పెడ్లర్ అవతారం ఎత్తిండు. కరీంనగర్‌కు చెందిన వ్యక్తుల ఆర్డర్ మేరకు ఒడిశా వెళ్లి 12 కిలోల గంజాయి కొనుగోలు చేసి, హేమలతతో కలిసి పల్సర్‌పై తిరుగు ప్రయాణమయ్యిండు. వైరా దగ్గర ఈగల్, పోలీసులు వాహనం ఆపేందుకు ట్రై చేయగా.. బైక్‌తో పోలీసులపైకి దూసుకెళ్లి తప్పించుకునేందుకు యత్నించిండు.

చివరికి ఇద్దరూ బుక్కయ్యిర్రు. వారి వద్ద నుంచి సుమారు రూ.6 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నరు. చైతన్యపై గతంలోనూ గంజాయి కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఐఫోన్ కోసం మొదలైన లవ్ స్టోరీ.. చివరికి జైలు స్టోరీ అయ్యింది!




# ‘కాకా’కు సంక్రాంతి కటింగ్.. సమ్మర్‌లో సోలోగా దండయాత్ర!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 4:**

మెగాస్టార్ చిరంజీవి--మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ‘కాకా’పై భారీ అంచనాలున్నయ్. ‘వాల్తేరు వీరయ్య’ ఇండస్ట్రీ హిట్ కావడంతో మెగా ఫ్యాన్స్ ఫుల్ ఎగ్జైట్‌మెంట్‌లో ఉన్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ దుమ్మురేపగా.. జనవరి 13, 2027న సంక్రాంతి కానుకగా రిలీజ్ అని మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పుడు రిలీజ్ డేట్‌పై కొత్త ముచ్చట్లు వైరల్ అవుతున్నయ్. సంక్రాంతి బరిలో స్టార్ హీరోల సినిమాలు క్యూ కట్టడంతో థియేటర్ల కొరత తప్పదని యూనిట్ భావిస్తోందట. అందుకే ‘కాకా’ను సమ్మర్‌కు పోస్ట్‌పోన్ చేసి.. సోలోగా బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయాలనే ప్లాన్ నడుస్తోందని టాక్. సమ్మర్ హాలిడేస్, ఎక్కువ థియేటర్లు దొరికితే కలెక్షన్ల సునామీ ఖాయమని మేకర్స్ లెక్కలేస్తున్నారట. అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం ఇంకా రాలేదు.

# వీపు గోకుడే బిజినెస్.. నెలకు రూ.14 లక్షల దందా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4:**

ఉపాయం ఉంటే ఉపాసం ఉండదంటరు.. చైనా యువకుడు అదే ప్రూవ్ చేసిండు.. సాధారణంగా దురద పెడితే గొక్కుంటం.. కానీ ఝూంగ్ షియావోకియావో మాత్రం దాన్నే బిజినెస్‌గా మార్చేసిండు. హుబెయ్‌కు



చెందిన 32 ఏళ్ల ఝూంగ్.. షెన్‌జెన్‌లో ‘సుమా’ పేరుతో ఇచ్–స్క్రాచింగ్ సెంటర్లు పెట్టి నెలకు ఏకంగా రూ.14 లక్షలు సంపాదిస్తున్నడు. సోషల్ మీడియాలో ఓ వీడియో చూసి వచ్చిన ఐడియాతో ఈ దందా షురూ చేసిండు. ట్రెయినింగ్ పొందిన సిబ్బంది ప్రత్యేకంగా డిజైన్ చేసిన గోళ్లతో కస్టమర్ల వీపు, శరీరంపై మెల్లగా గోకుతూ రిలాక్సేషన్ ఇస్తరట. గంటకు 300 యువాన్లు.. అంటే సుమారు రూ.4,200 ఛార్జ్. ఫస్ట్ బ్రాంచ్ ఓపెన్ చేసిన నెలకే సెకండ్ బ్రాంచ్ పెట్టిండు. ఇక దేశవ్యాప్తంగా 100 అవుట్‌లెట్లు పెట్టాలన్నదే ఝూంగ్ జనాబ్ టార్గెట్ అట..

# స్పైడర్‌మ్యాన్ స్టంట్.. చిన్నోడికి సీన్ సీరియస్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 4**



:రీల్స్, స్టంట్ల మోజులో పిల్లలు ఏం చేస్తున్నరో అర్థం కాకుండానే ప్రమాదాల్లో పడిపోతున్నరు. తాజాగా స్పైడర్‌మ్యాన్ కాస్ట్యూమ్ వేసుకున్న ఓ చిన్నోడు ఇంట్లోనే సూపర్‌హీరో స్టంట్ ట్రై చేసి బొక్కబోర్లా పడిపోయిన వీడియో వైరల్ అవుతోంది. ఎత్తైన ఫర్నిచర్‌పైకి ఎక్కి కిందకు దూకగా.. స్టంట్ బెడిసికొట్టి కడుపు, ఛాతీ భాగం నేలకు గట్టిగా తగిలింది. దెబ్బకు ఊపిరి ఆడక “అమ్మా.. శ్వాస తీసుకోలేకపోతున్నా” అంటూ బాలుడు గట్టిగా ఏడ్చాడు. వీడియో చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. సినిమాలు, రీల్స్‌లో కనిపించే స్టంట్లు నిజ జీవితంలో చేస్తే డేంజర్ అని పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలి. ఫోన్‌లో పిల్లలు ఏం చూస్తున్నరో ఓ కంట కనిపెట్టాలి. లైక్స్, వ్యూస్ కోసం పిల్లలతో రిస్కీ స్టంట్లు చేయించడం అస్సలు సరికాదు. ఈ వీడియో ప్రతి పేరెంట్‌కు ఒక కంటివిప్పు అలర్ట్ కావాలె..

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396